సంచలన దినపత్రిక
హంస కలం వార్త
PRGI :T/TG/2026/0126/4786/1242
తెలంగాణ - ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక :48,చీఫ్ ఎడిటర్ : వడ్ల మధుసూదన్ చారి,వెల రూ. 4/-, గురువారం 05-03-2026




# రాష్ట్రంలో 25 వేల మంది బోగస్ ఉద్యోగులు

సీఎం రేవంత్


- నకిలీ ఉద్యోగులను సృష్టించిన ఏజెన్సీలపై ఆడిట్ చేసి కేసులు పెట్టాలని ఆదేశం
- మార్చి 6 నుంచి 99 రోజుల పాటు 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం
- ఇసుక మాఫియా, అక్రమ మైనింగ్‌పై కఠినంగా లేకుంటే కలెక్టర్లపై చర్యలని హెచ్చరిక



రాష్ట్రంలో సుమారు 25 వేల మంది బోగస్ ఉద్యోగులు ఉన్నారని, వారంతా కనీసం ఆధార్ కార్డు కూడా లేకుండా ఏళ్లుగా జీతాలు తీసుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి సంచలన విషయం వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లో ఉన్న 1.70 లక్షల మంది ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల్లో ఈ నకిలీ ఉద్యోగులను గుర్తించినట్లు తెలిపారు. ఇలాంటి బోగస్ ఉద్యోగులను సృష్టించి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలపై సమగ్ర ఆడిట్ చేయించి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆర్థిక శాఖ అధికారులను ఆయన తీవ్రంగా ఆదేశించారు. కలెక్టర్లు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు మంగళవారం సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని అమలు చేయడంపై ఆయన దిశానిర్దేశం చేశారు. గ్రామ సర్పంచులు, మున్సిపల్ ఛైర్మన్లు, మేయర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల భాగస్వామ్యంతో ఈ ప్రణాళికను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఈ నెల 12న జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

2లో

## రెండున్నరేళ్లలో ఐదుసార్లు భారీ ఎత్తున బదిలీ చేశారన్న హరీశ్ రావు



- ఐఏఎస్, ఐపీఎస్‌లను బెదిరిస్తున్నారు: ముఖ్యమంత్రిపై హరీశ్ రావు సంచలన ఆరోపణలు
- ముఖ్యమంత్రికి పరిపాలన చేయడం రావడం లేదని విమర్శ
- ఐపీఎస్, ఐఏఎస్‌లను పదేపదే బదిలీ చేస్తున్నారన్న హరీశ్ రావు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐఏఎస్, ఐపీఎస్‌లను బెదిరిస్తున్నారంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. కలెక్టర్ల సదస్సులో ఆయన బెదిరింపు ధోరణిలో మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రికి పరిపాలన చేయడం రావడం లేదని - మిగతా 2 లో

## అమెరికా-ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగానే ఈ దాడులు




- అమెరికాకు గట్టి ఎదురుదెబ్బ కీలక రాడార్ స్టేషన్ ధ్వంసం చేసిన ఇరాక్!
- మధ్యప్రాచ్యంలో అమెరికా స్థావరాలపై ఇరాన్ దాడులు
- కమ్యూనికేషన్, రాడార్ వ్యవస్థలే ప్రధాన లక్ష్యం
- ఏడు సైనిక స్థావరాల్లోని మౌలిక సదుపాయాలకు నష్టం

మధ్యప్రాచ్యంలో అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ తీవ్ర దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో అమెరికాకు చెందిన కీలకమైన - మిగతా 2 లో

## మోదీ ఇజ్రాయెల్ ను వీడిన 48 గంటల తర్వాత ఇరాన్‌పై దాడి

- ఇజ్రాయెల్ రాయబారి ఏమన్నారంటే..?
- మోదీ ఇజ్రాయెల్ నుంచి వెళ్లిపోయాక దాడికి అవకాశం వచ్చిందన్న రాయబారి
- మోదీ పర్యటనలో దేశాభివృద్ధి గురించి మాత్రమే చర్చించినట్లు వెల్లడి
- యుద్ధం గురించి ఆయనతో చర్చించలేదని స్పష్టీకరణ



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ పర్యటన అనంతరం ఇరాన్‌పై దాడులు జరగడంపై సర్వత్రా చర్చ సాగుతోంది. ఫిబ్రవరి 25, 26 తేదీలలో మోదీ రెండు రోజుల పాటు పర్యటించారు. మోదీ పర్యటన ముగిసిన రెండు రోజుల తర్వాత అంటే ఫిబ్రవరి 28న ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేసింది. ఈ దాడుల గురించి మోదీకి తెలుసని ఇలా వివిధ రకాల ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో భారత్‌లో ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజర్ స్పందించారు. - మిగతా 2 లో



## ఇరాన్‌పై యుద్ధం నిలిపివేయాలన్న రష్యా, చైనా

- వారి మాటలు పట్టించుకోవాల్సిన అవసరంలేదన్న అమెరికా
- ఇరాన్‌తో యుద్ధాన్ని తీవ్రతరం చేసిన అమెరికా
- దాడులు ఆపాలన్న రష్యా, చైనా విజ్ఞప్తిని తిరస్కరణ
- ఇరాన్ అణు, సైనిక సామర్థ్యం నాశనమే లక్ష్యమని ప్రకటన
- ఇప్పటికే 2,000కు పైగా లక్ష్యాలను ఛేదించినట్లు వెల్లడి
- యుద్ధం ఇంకా తొలిదశలోనే ఉందని స్పష్టం చేసిన పెంటగాన్

ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధంలో కాల్పుల విరమణ పాటించాలంటూ రష్యా, చైనా చేసిన విజ్ఞప్తులను అమెరికా తోసిపుచ్చింది. ఈ ఘర్షణ పూర్తిగా టెహ్రాన్ - మిగతా 2 లో

# 20 నెలల్లో 6.28 లక్షల ఉద్యోగాలు కల్పించాం

- సీఎం చంద్రబాబు
- అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ప్రసంగం
- గత పాలనలో పారిశ్రామిక విధ్వంసం.. ఇప్పుడు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అని వివరణ
- పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం
- ఏపీకి క్యూ కడుతున్న ప్రపంచ స్థాయి సంస్థలు
- గత ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖలో భారీ కుంభకోణం
- పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పిస్తూ నిర్ణయం



ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత 20 నెలల కాలంలో సాధించిన ప్రగతిని, భవిష్యత్ కార్యాచరణను ముఖ్యమంత్రి చంద్రబాబు శాసనసభ వేదికగా వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఐటీ, ఉద్యోగ కల్పన, వైద్య, విద్య తదితర

2లో

## మంత్రి నారా లోకేశ్ సూచనలతో ఫీడ్ బ్యాక్ కమిటీ ఏర్పాటు



- కార్యకర్తల నుంచి నేరుగా సమాచారం సేకరించేలా కొత్త వ్యవస్థ
- మంత్రి నారా లోకేశ్ దిశానిర్దేశంతో ఫీడ్ బ్యాక్ కమిటీ ఏర్పాటు
- మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ రాజు నేతృత్వంలో త్రిసభ్య బృందం
- సోషల్ మీడియాలో బహిరంగ విమర్శలకు చెక్ పెట్టేలా కార్యాచరణ
- అధిష్ఠానం నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్న పార్టీ శ్రేణులు

తెలుగుదేశం పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసే దిశగా అధినాయకత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కేవలం పరిపాలనలోనే కాకుండా పార్టీ - మిగతా 2 లో

## జగన్‌ను కలిసిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క



- జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఉప ముఖ్యమంత్రి
- ఈ నెల 5న తన కుమారుడి వివాహానికి రావాలంటూ ఆహ్వానం
- శుభాకాంక్షలు తెలిపిన జగన్

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్‌ను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. - మిగతా 2 లో

డైలీ న్యూస్ పేపర్ హంస కలం

గురువారం 05-03-2026

# రెండున్నరేళ్లలో ఐదుసార్లు భారీ ఎత్తున బదిలీ చేశారన్న హరీశ్ రావు

**మొదటిపేజీ తరువాయి** – విమర్శించారు. ఐఏఎస్, ఐపీఎస్‌లను పదేపదే బదిలీ చేస్తున్నారని మండిపడ్డారు. రెండున్నరేళ్లలోనే ఐదుసార్లు భారీ ఎత్తున అధికారులను బదిలీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తరచూ బదిలీలతో పాలన కుంటుపడుతోందని అన్నారు. పరిస్థితులను అర్థంచేసుకునే లోపే అధికారులను బదిలీ చేస్తున్నారని విమర్శించారు. జీహెచ్ఎంసీ కమిషనర్లు కూడా రెండున్నరేళ్లలో నలుగురు మారారని తెలిపారు. ముఖ్యమంత్రి లేదా మంత్రులకు నచ్చకపోతే ఆ అధికారులను వెంటనే బదిలీ చేస్తున్నారని ఆరోపించారు. కొందరికి పోస్టింగులు ఇచ్చి జాయిన్ చేసుకోవడం లేదని విమర్శించారు. త్వరలో కాంగ్రెస్ నేతల అవినీతిని, బినామీలను బయటపెడతామని హెచ్చరించారు.

# జగన్‌ను కలిసిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

**మొదటిపేజీ తరువాయి** – ఈ నెల 5వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్న తన కుమారుడు విక్రమాదిత్య వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా జగన్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వధూవరులు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో నిండైన దాంపత్య జీవితం గడపాలని ఆకాంక్షించారు. కాగా, తన కుమారుడి వివాహానికి రాజకీయ ప్రముఖులను ఆహ్వానిస్తూ భట్టివిక్రమార్క ఆహ్వాన పత్రికలు అందిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం ఏపీ సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తదితరులను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

# ఇరాన్‌పై యుద్ధం నిలిపివేయాలన్న రష్యా, చైనా

అణు కార్యక్రమం, సైనిక సామర్థ్యాలను లక్ష్యంగా చేసుకుని సాగుతోందని, ఇందులో ఇతరుల ప్రమేయం అవసరం లేదని స్పష్టం చేసింది. బుధవారం నాడు పెంటగాన్‌లో జరిగిన మీడియా సమావేశంలో అమెరికా యుద్ధ కార్యదర్శి పీట్ హెగ్సెత్ మాట్లాడారు. ఈ విషయంలో బీజింగ్ లేదా మాస్కోతో తాము చర్చించడం లేదని, ప్రస్తుత ఘర్షణలో వారి ప్రమేయం ఏమాత్రం లేదని ఆయన తేల్చిచెప్పారు. "వారికి నేనిచ్చే సందేశం ఏమీ లేదు.. ఈ విషయంలో వారి మాటలు పట్టించుకోవాల్సిన అవసరమే లేదు" అని హెగ్సెత్ వ్యాఖ్యానించారు. 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' పేరుతో అమెరికా సైన్యం చేపట్టిన దాడులు నాలుగో రోజుకు చేరుకున్నాయి. ఈ ఆపరేషన్‌లో భాగంగా ఇరాన్ క్షిపణి వ్యవస్థలు, నౌకాదళ ఆస్తులు, సైనిక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్, జనరల్ డాన్ కెయిన్ మాట్లాడుతూ.. ఇప్పటివరకు 2,000కు పైగా లక్ష్యాలను ఛేదించినట్లు తెలిపారు. ఈ దాడుల వల్ల ఇరాన్ క్షిపణి ప్రయోగాలు 86 శాతం తగ్గాయని వివరించారు. అణు కార్యక్రమంపై ఇరాన్ నిజాయతీగా చర్చలు జరపడం లేదని తమ నిఘా వర్గాలు నిర్ధారించుకున్న తర్వాతే ఈ సైనిక చర్య ప్రారంభించినట్లు అమెరికా అధికారులు చెబుతున్నారు. ఇరాన్ వద్ద తమపైకి ఎక్కుపెట్టిన వేలాది క్షిపణులు ఉన్నాయని హెగ్సెత్ ఆరోపించారు. ఈ ఆపరేషన్ లక్ష్యం ఇరాన్ సైనిక శక్తిని నిర్వీర్యం చేయడమేనని అమెరికా స్పష్టం చేసింది. ఇరాన్ క్షిపణి, డ్రోన్ దాడులనుంచి రక్షణ కోసం సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్, బహ్రెయిన్, జోర్డాన్ వంటి మధ్యప్రాచ్య దేశాలు సహాయం అందిస్తున్నాయని పెంటగాన్ వెల్లడించింది. అయితే, ఈ యుద్ధంలో ప్రాథమికంగా పైచేయి సాధించినప్పటికీ, ఇది ఇంకా తొలిదశలోనే ఉందని అమెరికా అధికారులు హెచ్చరిస్తున్నారు. "మనం 100 గంటల యుద్ధంలో ఉన్నాం. ఇది ఇంకా చాలా ప్రాథమిక దశ" అని జనరల్ కెయిన్ పేర్కొన్నారు.

# అమెరికా-ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగానే ఈ దాడులు


కమ్యూనికేషన్, రాడార్ వ్యవస్థలు దెబ్బతిన్నాయి. ముఖ్యంగా, ఖతార్ లో అమెరికాకు అత్యంత కీలకమైన రాడార్ స్టేషన్ ఇరాన్ దాడుల్లో ధ్వంసమైనట్టు తెలుస్తోంది. ఇప్పటికే యుద్ధ వాతావరణంతో అట్టుడుకుతున్న ప్రాంతంలో ఈ దాడులతో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. న్యూయార్క్ టైమ్స్ విశ్లేషణ ప్రకారం, కనీసం ఏడు అమెరికా సైనిక స్థావరాల్లోని కమ్యూనికేషన్ మౌలిక సదుపాయాలు ధ్వంసమయ్యాయి. శాటిలైట్ చిత్రాలు, ధృవీకరించిన వీడియోల ఆధారంగా ఈ నివేదిక వెల్లడించింది. బాలిస్టిక్ క్షిపణులను గుర్తించే వ్యవస్థలు, శాటిలైట్ డిష్‌లు, సున్నితమైన పరికరాలను కాపాడే రాడోమ్‌ల వద్ద నష్టం స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొంది. అమెరికా సైనిక సమాచార వ్యవస్థ అత్యంత రహస్యంగా ఉన్నప్పటికీ, లక్ష్యాలను బట్టి చూస్తే వారి కమ్యూనికేషన్ సామర్థ్యాన్ని దెబ్బతీయడమే ఇరాన్ ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది. ఫిబ్రవరి 28 నుంచి ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడులు చేస్తున్నాయి. వీటికి ప్రతీకారంగానే తాము ఈ దాడులు చేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. బహ్రెయిన్, కువైట్, సౌదీ అరేబియా, యూఏఈలోని అమెరికా స్థావరాలపై డ్రోన్లు, బాలిస్టిక్ క్షిపణులతో ఇరాన్ విరుచుకుపడుతోంది. గత జూన్‌లో కూడా ఖతార్‌లోని ఒక అమెరికా స్థావరంపై ఇరాన్ దాడి చేసి కమ్యూనికేషన్ వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుంది. ఇప్పుడు మళ్లీ అదే స్థావరంపై దాడి చేయడం గమనార్హం. ఒకవైపు అమెరికా-ఇజ్రాయెల్ దాడులు, మరోవైపు ఇరాన్ ప్రతీకార దాడులతో మధ్యప్రాచ్య సంక్షోభం మరింత తీవ్రమవుతోంది.

# ఇరాన్ నౌకపై సబ్‌మెరైన్‌తో అమెరికా దాడి.. శ్రీలంక తీరంలో 101 మంది గల్లంతు



ఇరాన్-ఇజ్రాయెల్, అమెరికా యుద్ధం తీవ్ర రూపందాల్చింది. గల్ఫ్ కంట్రీస్‌లోని అమెరికా సైనిక స్థావరాలపై, ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడి చేస్తుంటే.. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా కలిసి దాడి చేస్తున్నాయి. ఈ క్రమంలో శ్రీలంక తీరంలోని ఐరిస్ డేనా అనే ఇరాన్ యుద్ధ నౌకపై బుధవారం అమెరికన్ సబ్‌మెరైన్ దాడి చేసింది. ఈ దాడిలో నౌకలోని 101 మంది వరకు గల్లంతైనట్లు సమాచారం. అలాగే 78 మందికిపైగా గాయపడ్డట్లు తెలుస్తోంది. ఘటన జరిగిన సమయంలో నౌకలో 180 మంది వరకు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని శ్రీలంక నేవీ, రక్షణ శాఖ ధృవీకరించాయి. ఈ దాడి నేపథ్యంలో బాధితుల్ని రక్షించేందుకు శ్రీలంక నావికాదళం సహాయక చర్యలు ప్రారంభించింది. దాడికి గురైన నౌక నుంచి అందిన ఎమర్జెన్సీ కాల్‌తో శ్రీలంక నేవీ రంగంలోకి దిగింది. శ్రీలంక దక్షిణ తీరానికి 40 నాటికల్ మైళ్ల దూరంలో, గాలె ప్రాంతంలో ఉదయం 5.00 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు శ్రీలంక నేవీ 32 మందిని రక్షించినట్లు ప్రాథమిక సమాచారం. బాధితుల్ని తీర ప్రాంతంలోని ఆస్పత్రికి తరలించారు. శ్రీలంక విదేశాంగ మంత్రి హెరాత్ కూడా ఈ విషయాన్ని ధృవీకరించారు. బాధితులకు అవసరమైన సహాయక చర్యలు చేపడతామని ఆయన ప్రకటించారు. ఈ ప్రమాదం నేపథ్యంలో తీర ప్రాంతంలో భద్రతను మరింత పెంచినట్లు హెరాత్ తెలిపారు. ఈ ఘటనపై మరింత సమాచారం రావాల్సి ఉంది. మరోవైపు ఇరాన్- ఇజ్రాయెల్, యూఎస్ యుద్ధాన్ని ఆపాలని శ్రీలంక కోరింది.

# ఇరాన్ డ్రోన్ దాడుల ప్రభావం.. అబుదాబి, దుబాయ్‌లో అమెరికా కాన్సులేట్స్ మూత



అబుదాబి: గల్ఫ్ దేశాల్లోని అమెరికా ఆర్మీ బేస్‌లు, రాయబార కార్యాలయాల లక్ష్యంగా ఇరాన్ దాడులు చేస్తున్నది. డ్రోన్లతో విరుచుకుపడుతున్నది. దీంతో అబుదాబిలోని అమెరికా రాయబార కార్యాలయం, దుబాయ్ కాన్సులేట్‌కు భారీ నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో వాటిని మూసివేస్తున్నట్లు అమెరికా ప్రకటించింది. (ఖూ జుఎఝుంంఎ అఅ ఖూజు ఎశ్రీశీంవఎ) బుధవారం తెల్లవారుజామున దుబాయ్‌లోని అమెరికా కాన్సులేట్ లక్ష్యంగా డ్రోన్ దాడి జరిగింది. ఈ నేపథ్యంలో అబుదాబిలోని అమెరికా రాయబార కార్యాలయం, దుబాయ్ కాన్సులేట్‌ను మూసివేసినట్లు అమెరికా ప్రకటించింది. 'విదేశీ పౌరులకు వీసా సేవలు సహా అన్ని ఇతర వ్యక్తిగత కాన్సులర్ సేవలు కూడా అందుబాటులో లేవు. ప్రస్తుతం విదేశీ పాస్‌పోర్ట్‌లను నిలిపివేస్తున్నాం. దయచేసి ఎట్టి పరిస్థితుల్లోనూ రాయబార కార్యాలయం లేదా కాన్సులేట్‌ను సంప్రదించవద్దు. అత్యవసర పరిస్థితుల్లో పేర్కొన్న సమాచారం ద్వారా మమ్మల్ని సంప్రదించండి' అని యూఏఈలోని అమెరికా ఎంబసీ పేర్కొంది. కాగా, గల్ఫ్ దేశాలపై ఇరాన్ క్షిపణి, డ్రోన్ దాడులు కొనసాగుతున్నాయి. దీంతో భద్రతా పరంగా యూఏఈలో లెవల్ 3 హెచ్చరికను అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ జారీ చేసింది. 'జోర్డాన్, ఒమన్, సౌదీ అరేబియాతో పాటు యూఏఈలో భద్రతను లెవల్ 3కి పెంచాం. అమెరికా పౌరులు ఆయా దేశాలకు తమ ప్రయాణాన్ని పునఃపరిశీలించుకోవాలి' అని పేర్కొంది.

# రాష్ట్రంలో 25 వేల మంది బోగస్ ఉద్యోగులు

**మొదటిపేజీ తరువాయి** – ప్రతి జిల్లాకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నోడల్ అధికారిగా నియమించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక ఆదేశాలు, హెచ్చరికలు జారీ చేశారు. ధాన్యం సేకరణలో మోసాలకు పాల్పడే మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరించాలని, వారి నుంచి ధాన్యాన్ని వెనక్కి రాబట్టాల్సిన పూర్తి బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. ఇసుక మాఫియా, అక్రమ మైనింగ్‌పై ఉక్కుపాదం మోపాలని, ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కలెక్టర్లు, ఎస్పీలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. భూభారతి దరఖాస్తులను గడువులోగా పరిష్కరించాలని, ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, దానికి సంబంధించిన కార్యక్రమాలను ఒక వేడుక వాతావరణంలో జరపాలని సీఎం అధికారులను ఆదేశించారు. మావోయిస్టుల లొంగుబాటుపై అమిత్ షాతో రేవంత్ రెడ్డి చర్చలు ఢిల్లీ పర్యటనలో డీజీపీతో కలిసి అమిత్ షాను కలిసిన రేవంత్ రెడ్డి మావోయిస్టుల లొంగుబాటు, పరిణామాలపై చర్చించిన హోంమంత్రి, సీఎం ఈ నెల 31న జరగనున్న మావోయిస్టు రహిత భారత్ కాన్ఫరెన్సుపై చర్చ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ భేటీలో డీజీపీ శివధర్ రెడ్డి, ఎస్ఐబీ చీఫ్ సుమతి పాల్గొన్నారు. మావోయిస్టుల లొంగుబాటు, ఆయా ప్రాంతాల్లోని పరిణామాలపై వారు చర్చించారు. ఈ నెల 31న జరగనున్న మావోయిస్టు రహిత భారత్ కాన్ఫరెన్స్ పై చర్చించారు. ఇటీవల కీలక మావోయిస్టు నేతలు తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టు ముఖ్య నాయకులు సచివాలయానికి వచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో వివిధ అంశాలపై చర్చించారు. సచివాలయంలో లొంగిపోయిన వారితో జరిగిన చర్చను కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర హోంమంత్రి అమిత్ షా దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలుస్తోంది. మావోయిస్టుల లొంగుబాట్లు మహారాష్ట్ర, తెలంగాణలో ఎక్కువగా కనిపిస్తున్నాయి. కొన్నిరోజుల క్రితం దేవ్ జీ తదితర కీలక నాయకులు తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయినప్పటికీ, కీలక మావోయిస్టు నాయకుడు గణపతి మాత్రం ఇప్పటి వరకు లొంగిపోలేదు.

# 20 నెలల్లో 6.28 లక్షల ఉద్యోగాలు కల్పించాం

**మొదటిపేజీ తరువాయి** – కీలక రంగాలపై ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. కేవలం 20 నెలల్లోనే రాష్ట్రంలో 6.28 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని సీఎం అధికారికంగా ప్రకటించారు.

### ఉద్యోగాల కల్పనలో దూకుడు

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని చంద్రబాబు తెలిపారు. ఎంఎస్ఎంఈ రంగంలో 2.48 లక్షలు, స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా 1.46 లక్షలు, వివిధ పరిశ్రమల్లో 95 వేలు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో 64 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయని గణాంకాలతో సహా వివరించారు. అలాగే మెగా డీఎస్సీ, పోలీస్ కానిస్టేబుల్, ఇతర ప్రభుత్వ విభాగాల్లో కలిపి 30,500 ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. ఎన్నికల ముందు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చామని, అంతకంటే ఎక్కువ ఉద్యోగాలను కల్పించి మాట నిలబెట్టుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రత్యేక కమిటీని కూడా నియమించినట్లు వెల్లడించారు.

### మళ్లీ వెలుగులోకి ఏపీ బ్రాండ్

గత ప్రభుత్వ పాలనపై విరుచుకుపడ్డ సీఎం, 2019-24 మధ్య కాలంలో ఏపీ బ్రాండ్ ఇమేజ్ పూర్తిగా దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో జాకీ, అమర్ రాజా, లులూ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు రాష్ట్రాన్ని వదిలి వెళ్లిపోయాయని గుర్తు చేశారు. ఆ సమయంలో ఏర్పడిన ప్రతికూల పరిస్థితుల వల్ల 913 కంపెనీలు మూతపడ్డాయని ఆర్బీఐ నివేదికే స్వయంగా వెల్లడించిందని సభ దృష్టికి తెచ్చారు. గతంలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు చిరునామాగా ఉన్న ఏపీని, ఇప్పుడు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' దిశగా మారుస్తున్నామని చెప్పారు. కేవలం 26 కొత్త పాలసీలతో వేగంగా అనుమతులు ఇస్తూ పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని తెలిపారు. ఇటీవల విశాఖలో జరిగిన సదస్సులో ఏకంగా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, వీటి ద్వారా భవిష్యత్తులో 16 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని వివరించారు.

### రాష్ట్రానికి అంతర్జాతీయ సంస్థలు

ఎన్డీఏ కూటమి పాలనపై నమ్మకంతో ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఏపీకి క్యూ కడుతున్నాయని చంద్రబాబు తెలిపారు. గూగుల్, టాటా-టీసీఎస్ వంటి దిగ్గజాలు విశాఖకు వచ్చాయని, త్వరలోనే ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, గూగుల్ డేటా సెంటర్లకు శంకుస్థాపన చేయబోతున్నామని ప్రకటించారు. అలాగే ఎన్టీపీసీ ఆధ్వర్యంలో రూ.1.85 లక్షల కోట్లతో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్, టాటా సంస్థ ద్వారా రూ.6 వేల కోట్ల పెట్టుబడితో మరో యూనిట్ రాబోతోందని చెప్పారు. పెట్టుబడిదారులకు భరోసా కల్పించేందుకు ప్రోత్సాహకాల కోసం ప్రత్యేకంగా ఎస్క్రో ఖాతాను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సీఎం ఉద్ఘాటించారు. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ ఎకోసిస్టమ్, విశాఖలో ఐటీ హబ్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువత నైపుణ్యాలకు పదును పెడుతున్నామని అన్నారు.

### వైద్యం - పర్యాటకం

రాష్ట్రంలో వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామని, పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్) విధానంలో మెడికల్ కాలేజీలను నిర్మిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. పీపీపీ అంటే ప్రైవేట్ పరం కాదని, అది ప్రభుత్వ ఆస్తిగానే ఉంటుందని స్పష్టత ఇచ్చారు. గత పాలకులు మెడికల్ కాలేజీలకు కనీసం భూమిని కూడా చూపించలేకపోయారని విమర్శించారు. యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రూ.2.5 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామన్నారు. ఇక పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించామని, సూర్యలంక, గండికోట వంటి ప్రాంతాలను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.

### ఎక్సైజ్ ప్రక్షాళన

గత ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖలో అతిపెద్ద కుంభకోణం జరిగిందని, నాసిరకం మద్యంతో ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీశారని సీఎం మండిపడ్డారు. దీనిపై కేబినెట్ సబ్ కమిటీ విచారణ జరుపుతోందని, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రస్తుతం పారదర్శక విధానంతో అంతర్జాతీయ బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. విద్యా రంగంలోనూ తెలుగు భాషను కాపాడుకుంటూనే, ప్రపంచ స్థాయి పోటీని తట్టుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని చంద్రబాబు తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# మంత్రి నారా లోకేశ్ సూచనలతో ఫీడ్ బ్యాక్ కమిటీ ఏర్పాటు

## నిర్వహణలోనూ సంస్కరణలకు శ్రీకారం చుట్టింది.

**మొదటిపేజీ తరువాయి** – పార్టీకి వెన్నెముకగా నిలిచే కార్యకర్తల మనోభావాలను నేరుగా తెలుసుకునేందుకు, వారి సూచనలను పరిగణనలోకి తీసుకునేందుకు మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సూచనల మేరకు ప్రత్యేకంగా ఒక 'ఫీడ్ బ్యాక్ కమిటీ'ని ఏర్పాటు చేసింది. క్షేత్ర స్థాయి వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యం. పార్టీ అధినేత చంద్రబాబు, నారా లోకేశ్ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ రాజు నేతృత్వంలో ఈ త్రిసభ్య కమిటీ ఏర్పాటైంది. కార్యకర్తలకు, నాయకత్వానికి మధ్య ఉన్న అగాధాన్ని తగ్గించి, సాధారణ కార్యకర్త అభిప్రాయం కూడా నేరుగా లీడర్‌కు చేరేలా ఈ వ్యవస్థ పని చేయనుంది. ఇటీవల కాలంలో కొందరు పార్టీ శ్రేణులు తమ అసంతృప్తిని లేదా పార్టీలో జరుగుతున్న పరిణామాలపై తమ అభిప్రాయాలను బహిరంగంగా సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు. ఇది పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించడమే కాకుండా, ప్రత్యర్థులకు ఆయుధంగా మారుతోందని అధిష్టానం గుర్తించింది. ఈ నేపథ్యంలోనే పార్టీని ఒక కుటుంబంగా భావిస్తూ, సమస్యలను అంతర్గతంగానే చర్చించుకుని పరిష్కరించుకునేందుకు ఈ వేదికను అందుబాటులోకి తెచ్చారు. ఈ కొత్త విధానంలో భాగంగా కమిటీ తన పనిని వేగవంతం చేసింది. తాజాగా పామర్రు నియోజకవర్గానికి చెందిన, సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే ఒక కార్యకర్తతో ఈ ఫీడ్ బ్యాక్ కమిటీ ప్రత్యేకంగా భేటీ అయ్యింది. సదరు కార్యకర్త నుంచి క్షేత్ర స్థాయి పరిస్థితులు, పార్టీ బలోపేతానికి అవసరమైన సలహాలను కమిటీ సభ్యులు సావధానంగా విన్నారు. "పార్టీలో ఏవైనా లోపాలు ఉన్నా, లేదా మంచి సలహాలు ఇవ్వాలనుకున్నా సోషల్ మీడియాలో పోస్ట్ చేయవద్దు. నేరుగా మా కమిటీ దృష్టికి తీసుకురండి. మీ అభిప్రాయాన్ని యథాతథంగా అధినాయకత్వానికి చేరవేస్తాం" అని కమిటీ చైర్మన్ సత్యనారాయణ రాజు కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఇవి అడ్రస్ లేని కంపెనీలా?: మంత్రి నారా లోకేశ్ రాబోయే ఐదేళ్లలో కేవలం ఐటీ రంగంలోనే 5 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యమన్న లోకేశ్ గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థల ఏర్పాటుపై రాద్ధాంతం తగదని హితవు పెట్టుబడుల ఆకర్షణ కోసం గుజరాత్ తరహాలో రూపాయికే భూమి పాలసీ రూ.1.50 లక్షల కోట్ల విలువైన 52 ఒప్పందాలతో 2.3 లక్షల మందికి ఉపాధి అవకాశాలు "గూగుల్, కాగ్నిజెంట్, టీసీఎస్, ఆసిప్ వంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు అడ్రస్ లేని కంపెనీలా? యువతకు ఉద్యోగాలు ఇచ్చే సంస్థలకు భూములిస్తే తప్పేంటి?" అని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రత్యర్థి పక్షాన్ని సూటిగా ప్రశ్నించారు. అసెంబ్లీలో ఐటీ శాఖ పద్దులపై జరిగిన చర్చలో మంత్రి మాట్లాడుతూ.. 99 పైసలకే (రూపాయికి) భూమి కేటాయింపులపై టీమ్-11 తప్పుడు ప్రచారం చేస్తోందంటూ మండిపడ్డారు. కేవలం రాజకీయ విద్వేషంతోనే మంచి కంపెనీలపై బురదజల్లుతున్నారని, కోర్టులకు వెళ్లి అడ్డుకుంటున్నారని మండి పడ్డారు. విశాఖపట్నాన్ని గ్లోబల్ ఐటీ మ్యాప్‌లో నిలపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ స్పష్టం చేశారు. ఐదేళ్లలో ఒక్క ఐటీ రంగంలోనే 5 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశాన్ని ఒక సవాలుగా తీసుకున్నామని తెలిపారు. ఇప్పటికే రూ.1.50 లక్షల కోట్ల విలువైన 52 ఎంవోయూలు కుదుర్చుకున్నామని, తద్వారా 2.3 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని వివరించారు. గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు నరేంద్ర మోదీ టాటా నానో ఫ్యాక్టరీ కోసం రూపాయికే భూమి ఇచ్చి, తద్వారా భారీ ఆటోమొబైల్ ఎకో సిస్టమ్‌ను ఎలా సృష్టించారో.. అదే స్ఫూర్తితో ఏపీలోనూ 'లిఫ్ట్' పాలసీని తీసుకొచ్చామన్నారు. టాప్-500 కంపెనీలు వచ్చి భారీగా ఉద్యోగాలు ఇస్తే ఉచితంగానైనా భూమి ఇచ్చేందుకు సిద్ధమని ప్రకటించారు. గత ప్రభుత్వం ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాలపై ఒక యుద్ధమే చేసిందని మంత్రి ధ్వజమెత్తారు. 2014-19 మధ్య చంద్రబాబు కృషితో విశాఖకు వచ్చిన ఒక ఫార్చ్యూన్-500 కంపెనీపై ఆనాడు వైసిపి నేతలు పార్లమెంటులో చేసిన నిరాధార ఆరోపణల వల్ల.. సదరు కంపెనీ సీఈవో తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. గత ఐదేళ్లలో ఒక్క ఐటీ కంపెనీకి కూడా ఇన్సెంటివ్స్ ఇవ్వకుండా టెర్రరిజాన్ని తలపించేలా పాలన సాగించారని ఆరోపించారు. చంద్రబాబు అనుభవమే బ్రాండ్‌గా పెట్టుబడులు తెస్తున్నామని లోకేశ్ పేర్కొన్నారు. తాము అధికారంలోకి రాగానే కాగ్నిజెంట్ సీఈవోతో మాట్లాడి ఒప్పించామని, ఫలితంగా విశాఖలో 25 వేల ఉద్యోగాల కల్పనకు ఆ సంస్థ ముందుకొచ్చిందన్నారు. అలాగే గూగుల్ మెగా డేటా సెంటర్, టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్, ఆసిప్ సెమీకండక్టర్ యూనిట్ వంటివి విశాఖ కేంద్రంగా రాబోతున్నాయన్నారు. "రాజకీయాలు రాష్ట్రం లోపల చేద్దాం.. బయటకు వెళ్లినప్పుడు రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరం కలిసి పనిచేద్దాం" అని ప్రత్యర్థి పక్షానికి మంత్రి హితవు పలికారు. మీకు తెలిసిన కంపెనీలు ఉంటే చెప్పండి, పర్సనల్‌గా ఫాలో అప్ చేసి వాటిని రాష్ట్రానికి తెచ్చే బాధ్యత నాది అని లోకేశ్ ఆఫర్ ఇచ్చారు.

# మోదీ ఇజ్రాయెల్ ను వీడిన 48 గంటల తర్వాత ఇరాన్‌పై దాడి

**మొదటిపేజీ తరువాయి** – ఇరాన్‌పై దాడికి, మోదీ పర్యటనకు సంబంధం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇరాన్‌పై దాడి ఒక ఆపరేషనల్ అవకాశమని అన్నారు. ప్రధాని మోదీ ఇజ్రాయెల్ నుంచి వెళ్లిపోయాక ఆ అవకాశం వచ్చిందని తెలిపారు. మోదీ ఇజ్రాయెల్ పర్యటనలో దేశాభివృద్ధి గురించి మాత్రమే చర్చించామని, యుద్ధం గురించి ఆయనతో చర్చించలేదని స్పష్టం చేశారు. ఆ సమయానికి దాడులు చేస్తామనే విషయం మాకు కూడా తెలియదని అన్నారు. మోదీ వెళ్లిపోయాక ఇరాన్‌పై దాడి గురించి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇరాన్‌పై దాడులకు ఫిబ్రవరి 28న ఉదయం సెక్యూరిటీ కేబినెట్ ఆమోదం తెలిపిందని వెల్లడించారు. ఆ తర్వాతే దాడులు ప్రారంభమయ్యాయని అన్నారు. ఈ దాడులకు సంబంధించి చాలాకాలం ముందు నుంచి అమెరికాతో సంప్రదింపులు జరుపుతున్నామని వెల్లడించారు. సరైన సమయం కోసం వేచి చూస్తున్నామని, అది ఇప్పుడు కుదిరిందని రూవెన్ అజర్ తెలిపారు.

ఇరాన్‌పై దాడికి, మోదీ పర్యటనకు సంబంధం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇరాన్‌పై దాడి ఒక ఆపరేషనల్ అవకాశమని అన్నారు. ప్రధాని మోదీ ఇజ్రాయెల్ నుంచి వెళ్లిపోయాక ఆ అవకాశం వచ్చిందని తెలిపారు. మోదీ ఇజ్రాయెల్ పర్యటనలో దేశాభివృద్ధి గురించి మాత్రమే చర్చించామని, యుద్ధం గురించి ఆయనతో చర్చించలేదని స్పష్టం చేశారు. ఆ సమయానికి దాడులు చేస్తామనే విషయం మాకు కూడా తెలియదని అన్నారు. మోదీ వెళ్లిపోయాక ఇరాన్‌పై దాడి గురించి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇరాన్‌పై దాడులకు ఫిబ్రవరి 28న ఉదయం సెక్యూరిటీ కేబినెట్ ఆమోదం తెలిపిందని వెల్లడించారు. ఆ తర్వాతే దాడులు ప్రారంభమయ్యాయని అన్నారు. ఈ దాడులకు సంబంధించి చాలాకాలం ముందు నుంచి అమెరికాతో సంప్రదింపులు జరుపుతున్నామని వెల్లడించారు. సరైన సమయం కోసం వేచి చూస్తున్నామని, అది ఇప్పుడు కుదిరిందని రూవెన్ అజర్ తెలిపారు.

ఒమన్ సుల్తాన్, కువైట్ యువరాజుతో ఫోన్‌లో మాట్లాడిన ప్రధాని మోదీ భారతీయుల భద్రతపై వారితో చర్చించినట్లు ప్రధాని కార్యాలయం వెల్లడి గల్ఫ్ దేశాల మీద జరుగుతున్న దాడులపై ప్రధాని ఆందోళన చర్చలు, దౌత్య మార్గాల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలన్న విదేశాంగ శాఖ ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా యుద్ధం నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒమన్ సుల్తాన్, కువైట్ యువరాజుతో ఫోన్‌లో సంభాషించారు. గల్ఫ్‌లో కొనసాగుతున్నసంఘర్షణ, ఈ ప్రాంతాల్లోని భారతీయుల భద్రతపై వారితో చర్చించినట్లు ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది. కువైట్ యువరాజు సబా అల్ ఖలీద్ అల్ సబాతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడారు. గల్ఫ్ దేశాలపై జరుగుతున్న దాడుల మీద ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఒమన్ సుల్తాన్‌తోనూ ప్రధాని మోదీ మాట్లాడారని ప్రధానమంత్రి కార్యాలయం తెలిపింది. చర్చలు, దౌత్య మార్గాల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని భారత్ పిలుపునిస్తోందని విదేశాంగ మంత్రిత్వ శాఖ పునరుద్ఘాటించింది. ఇరుపక్షాలు సంయమనం పాటించాలని, ఉద్రిక్తతలను నివారించాలని కోరింది. పౌరుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది.

# రక్షణ రంగ కాంట్రాక్టర్లతో డొనాల్డ్ ట్రంప్ ఎమర్జెన్సీ మీటింగ్!

## రెండు రోజుల్లో అత్యవసర సమావేశం ఉండే అవకాశం

## ఇరాన్‌తో యుద్ధం కారణంగా తగ్గుతున్న క్షిపణులు, ఆయుధ సామాగ్రి

## ఆయుధ ఉత్పత్తిని త్వరితగతిన పెంచే అంశంపై చర్చించనున్న ట్రంప్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎమర్జెన్సీ మీటింగ్‌కు సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి. ఇరాన్‌తో ఐదు రోజులుగా అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం చేస్తోన్న విషయం తెలిసిందే. మరో నాలుగైదు వారాలు ఈ యుద్ధం కొనసాగవచ్చని ఇటీవల ట్రంప్ ప్రకటించారు. అదే సమయంలో అమెరికా వద్ద ఉన్న క్షిపణి, ఆయుధ నిల్వలు తగ్గుతున్నట్లు తాజా నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ అత్యవసర సమావేశానికి సిద్ధమయ్యారని తెలుస్తోంది. రక్షణ రంగ కాంట్రాక్టర్లు, ఇతర ఉన్నతాధికారులను ట్రంప్ శ్వేతసౌధానికి ఆహ్వానించినట్లు అంతర్జాతీయ మీడియా చెబుతోంది. ఆయుధ ఉత్పత్తిని త్వరితగతిన పెంచే అంశంపై వారితో ఆయన చర్చించే అవకాశాలున్నాయి. రెండు రోజుల్లో ట్రంప్ వారితో భేటీ అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఇరాన్‌తో యుద్ధం కారణంగా అమెరికా అమ్ములపొదిలో భారీగా క్షిపణులు తగ్గిపోయినట్లు పెంటగాన్ నివేదిక లీక్ అయింది. ఆయుధ కర్మాగారాల్లో తిరిగి నింపడానికి రక్షణ శాఖ వెంటనే చర్యలు తీసుకుంటున్నట్లు కథనాలు వచ్చాయి. ఇందుకు భారీ మొత్తంలో ఖర్చయ్యే అవకాశం ఉందని అంచనా వేశాయి. గత మూడు నాలుగేళ్లుగా రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం సాగుతోంది. ఉక్రెయిన్‌కు నాలుగేళ్లుగా అమెరికా ఆయుధాలు అందిస్తోంది. అమెరికా వద్ద ఆయుధాలు తగ్గిపోవడానికి ఇది కూడా కారణం.

# హెచ్‌సీఎల్ టెక్ విస్తరణ



హెచ్‌సీఎల్ టెక్నాలజీ..హైదరాబాద్‌లో నూతన సెంటర్‌ను ప్రారంభించింది. అంతర్జాతీయ క్లయింట్లకు కృత్రిమ మేధస్సు, డిజిటల్ ట్రాన్స్‌మిషన్ సొల్యూషన్స్ సేవలు అందించాలనే ఉద్దేశంతో నగరంలో కొత్తగా సెంటర్‌ను ఆరంభించినట్లు కంపెనీ సీఈవో, ఎండీ సీ విజయకుమార్ తెలిపారు. హై-టెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ సెంటర్‌లో 5 వేల మంది కూర్చోవడానికి వీలుంటుందన్నారు.

**విప్రో కన్స్యూమర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్**

హైదరాబాద్, జనవరి 21: విప్రో అనుబంధ సంస్థయైన విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ సంస్థ..హైదరాబాద్‌లో ఐవోటీ ఆధారిత ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. రాష్ట్రంలో అత్యాధునిక లైటింగ్‌కు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ సెంటర్‌ను నెలకొల్పినట్లు, దేశంలో ఇది రెండో సెంటర్‌ని కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, బిజినెస్ హెడ్ అనూజ్ ధీర్ తెలిపారు.

# ఐపీవో షేర్లలో ప్రీ-లిస్టింగ్ ట్రేడింగ్!

## పరిచయం చేసే యోచనలో సెబీ

## గ్రే మార్కెట్ కార్యకలాపాలకు చెక్ పెట్టడానికే



గ్రే మార్కెట్ కార్యకలాపాల నిరోధానికి ఐపీవో షేర్లలో ప్రీ-లిస్టింగ్ ట్రేడింగ్‌ను పరిచయం చేసే యోచనలో మార్కెట్ రెగ్యులేటర్ సెబీ ఉన్నది. ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో)లో కేటాయించిన షేర్లను ఇన్వెస్టర్లు వెంటనే అమ్ముకునేలా ఓ వ్యవస్థను తీసుకురావాలనుకుంటున్నట్టు సెబీ చైర్‌పర్సన్ మదాబీ పురీ బచ్ మంగళవారం ఇక్కడ తెలిపారు. తద్వారా గ్రే మార్కెట్ కార్యకలాపాలకు చెక్ పెట్టాలని చూస్తున్నట్టు చెప్పారు. రెండు అగ్రశ్రేణి ప్రాక్సీ అడ్వైజరీ సంస్థలు ఈ పనిలోనే నిమగ్నమయ్యాయని, త్వరలోనే ఓ పోర్టల్ ప్రారంభం కావచ్చన్నారు. సదరు లావాదేవీలన్నీ ఇందులో నిక్షిప్తమవుతాయని, కంపెనీల్లో పాలనాపరమైన ప్రమాణాలను నిర్వహించడంలోనూ ఇది దోహదపడగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

**సెబీ ఏం చేప్తున్నదంటే..**

ఇటీవలికాలంలో దేశీయ స్టాక్ మార్కెట్లలోకి పెద్ద ఎత్తున ఐపీవోలు వస్తున్న విషయం తెలిసిందే. అలాగే లిస్టింగ్ రోజున భారీ లాభాలనూ నమోదు చేస్తున్న సంగతీ విదితమే. కానీ దీనికి కారణం గ్రే మార్కెట్ కార్యకలాపాలేనని సెబీ అంటున్నది. ఐపీవో ముగిసిన దగ్గర్నుంచి షేర్లు స్టాక్ మార్కెట్లలో నమోదు కావడానికి మధ్య ప్రస్తుతం 3 రోజుల విరామం ఉంటున్నది. ఈ సమయంలో ఇన్వెస్టర్లు, ఆథరైజ్డ్ కాని డీలర్ల నడుమ అనధికార, నియంత్రణలేని క్రయవిక్రయాలు ఎక్కువగా జరుగుతున్నాయి. వీటినే గ్రే మార్కెట్ కార్యకలాపాలుగా పేర్కొంటున్నారు. అందుకే అనధికారికంగా జరుగుతున్న ఈ లావాదేవీలకు.. మదుపరులు కోరుకుంటే సక్రమ రీతిలో ఎందుకు జరుగడానికి అవకాశం ఇవ్వొద్దని ఆలోచించామని బచ్ చెప్తున్నారు. ఐపీవోలో షేర్ల కేటాయింపు జరిగిందంటే అది లీగలేనని, వాటిని అమ్ముకునే హక్కు కొన్నవారికి ఉంటుందని చెప్పారు. అందులో భాగంగానే ఐపీవో షేర్లలో ప్రీ-లిస్టింగ్ ట్రేడింగ్‌కు అనుమతిచ్చే దిశగా వెళ్తున్నట్టు తెలిపారు.

# హైదరాబాద్‌లో హెచ్‌సీఎల్ టెక్ కొత్త డెలివరీ సెంటర్ ప్రారంభం..!



ప్రముఖ ఐటీ దిగ్గజం హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ హైదరాబాద్‌లోని తన గ్లోబల్ డెలివరీ ఫుట్ ప్రింట్ ను విస్తరిస్తున్నట్లు తెలిపింది. హైటెక్ సిటీలో 5000 మంది ఉద్యోగులు పని చేయగల సామర్థ్యం గల కొత్త సెంటర్‌ను ప్రారంభిస్తున్నట్లు మంగళవారం ప్రకటించింది. హైటెక్, లైఫ్ సైన్సెస్, ఫైనాన్సియల్ సర్వీసెస్‌కతీతంగా ప్రపంచవ్యాప్తంగా పలు పారిశ్రామిక క్లయింట్లకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ ట్రాన్స్‌పర్మేషన్ సొల్యూషన్స్, క్లౌడ్ సొల్యూషన్స్ అందించడానికి ఈ కొత్త సెంటర్ ఉపకరిస్తుంది. హైటెక్ సిటీలో 3.20లక్షల ఎస్ఎఫ్టీ విస్తీర్ణంలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ న్యూ సెంటర్ ప్రారంభించింది. సుస్థిర వ్యాపార పద్దతులకు కట్టుబడి సేవలందిస్తున్నట్లు తెలిపింది. 'అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మౌలిక వసతులు, అత్యంత నాణ్యతతో కూడిన ప్రతిభావంతులకు వేదిక హైదరాబాద్. లోకల్ టెక్నాలజీ ఎకోసిస్టమ్‌కు అనుగుణంగా గ్లోబల్ క్లయింట్ బేస్‌కు సేవలందు అందుబాటులోకి తెస్తుందీ న్యూ సెంటర్' అని హెచ్‌సీఎల్ టెక్ సీఈఓ కం మేనేజింగ్ డైరెక్టర్ సీ విజయ్ కుమార్ తెలిపారు. 2007 నుంచి హెచ్‌సీఎల్ టెక్నాలజీ హైదరాబాద్‌లో సేవలందిస్తున్నది. కొత్త సెంటర్‌తోపాటు 8,500 మంది కూర్చుని పని చేసే సామర్థ్యం కలిగి ఉంటుంది. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ), ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటీ), ఉస్మానియా యూనివర్సిటీల నుంచి వచ్చే ప్రతిభావంతులను నియమించుకుంటూ ఐటీ సేవలందిస్తోంది హెచ్‌సీఎల్ టెక్నాలజీస్.

# మార్కెట్‌కు ట్రంప్ సెగ

## మళ్లీ వాణిజ్య యుద్ధానికి తెరతీస్తారన్న అంచనాలు

## భారీ నష్టాల్లో దేశీయ సూచీలు

## సెన్సెక్స్ 1,235, నిఫ్టీ 320 పాయింట్లు డౌన్



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాలకు లోనయ్యాయి. ఉదయం ఆరంభంలో లాభాల్లో కదలాడినా.. ఆ తర్వాత నష్టాల్లోకి జారుకున్నాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,235.08 పాయింట్లు లేదా 1.60 శాతం కోల్పోయి 75,838.36 వద్ద ముగిసింది. ఒకానొక దశలోనైతే 1,431.57 పాయింట్లు పడిపోయింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ కూడా 320.10 పాయింట్లు లేదా 1.37 శాతం దిగజారి 23,024.65 వద్ద స్థిరపడింది. గత ఏడాది జూన్ 6 తర్వాత ఈ స్థాయికి సూచీ రావడం ఇదే తొలిసారి. కాగా, ఇంట్రా-డేలోనైతే 367.90 పాయింట్లు పతనమైంది.

**ఇదీ సంగతి..**

అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మళ్లీ వాణిజ్య యుద్ధానికి తెరతీస్తారన్న అంచనాలు మార్కెట్ సెంటిమెంట్‌ను ఒక్కసారిగా దెబ్బతీశాయి. అగ్రరాజ్య రక్షణాత్మక ధోరణులతో ఇతర దేశాల ఆర్థికావకాశాలు క్షీణిస్తాయన్న భయాందోళనలు మదుపరుల్లోనూ చెలరేగాయి. ఫలితంగా స్టాక్ మార్కెట్లలో అలజడి చోటుచేసుకున్నది. నిజానికి ఎన్నికల ప్రచారంలోనే పొరుగు దేశాల నుంచి తమ దేశంలోకి దిగుమతయ్యే వస్తూత్పత్తులపై సుంకాలను 10 నుంచి 20 శాతం విధిస్తామని, చైనా నుంచి వస్తున్నవాటికైతే టారీఫ్‌లు 60 శాతంగా ఉంటాయని ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. గతంలో అధ్యక్షుడిగా ఉన్నప్పుడూ ట్రంప్.. సుంకాల సమరానికి కాలు దువ్విన సంగతి విదితమే. ఈ క్రమంలో ఇప్పుడూ అదే సంకేతాలు వస్తున్నాయి. వచ్చే నెల మొదలు కెనడా, మెక్సికోల నుంచి జరిగే దిగుమతులపై దాదాపు 25 శాతం సుంకాలు విధించే యోచనలో ఉన్నామని ట్రంప్ సోమవారం ప్రకటించారు. ఆ రెండు దేశాల నుంచి అమెరికాలోకి పెద్ద ఎత్తున అక్రమ వలసలు జరుగుతున్నాయని, నార్కోటిక్స్ వస్తున్నాయని ట్రంప్ ఆరోపిస్తున్నారు. వీటిని అరికట్టేందుకే సుంకాలను పెంచాలని చూస్తున్నట్టు చెప్పారు. ముమ్ముందు ఇతర దేశాలపైనా ట్రంప్ ఇదే దుందుడుకు వైఖరి ఉంటుందన్న అంచనాలొస్తున్నాయి.

**రంగాలవారీగా..**

రియల్టీ రంగ షేర్లు గరిష్ఠంగా 4.22 శాతం నష్టపోయాయి. కన్స్యూమర్ డ్యూరబుల్స్ 3.99 శాతం, సర్వీసెస్ 2.86 శాతం, పవర్ 2.63 శాతం, టెలికం 2.52 శాతం చొప్పున తగ్గాయి. జొమాటో షేర్ విలువ అత్యధికంగా 10.92 శాతం పడిపోగా.. ఎన్టీపీసీ, అదానీ పోర్ట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్బీఐ, రిలయన్స్ ఇండస్ట్రీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్ షేర్లూ పతనమయ్యాయి. ఇక ఆసియా మార్కెట్లలో జపాన్, హాంకాంగ్ సూచీలు లాభపడగా.. చైనా, దక్షిణ కొరియా ఇండెక్స్‌లు నష్టపోయాయి. కాగా, విదేశీ సంస్థాగత మదుపరులు ఒక్కరోజే రూ.5,920 కోట్ల పెట్టుబడుల్ని వెనక్కి తీసుకున్నట్టు స్టాక్ ఎక్స్ఛేంజ్ గణాంకాలు చెప్తున్నాయి.

**మార్కెట్ విలువ డౌన్**

స్టాక్ మార్కెట్ల భారీ నష్టాలతో ఆయా కంపెనీల మార్కెట్ విలువ కూడా అదే రీతిలో క్షీణించింది. ఈ ఒక్కరోజే మదుపరుల సంపద రూ.7.52 లక్షల కోట్లు ఆవిరైపోయింది. బీఎస్ఈ నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ. 7,52,520. 34 కోట్లు తరిగిపోయి రూ.4,24,07, 205.81 కోట్లు లేదా 4.90 ట్రిలియన్ డాలర్లకు పరిమితమైంది. బీఎస్ఈలో మొత్తం 4,088 షేర్లు ట్రేడ్ అవగా, 2,881 షేర్లు నష్టపోయాయి. మిడ్‌క్యాప్ 2 శాతం, స్మాల్‌క్యాప్ 1.94 శాతం చొప్పున నిరాశపర్చాయి.

**నష్టాలకు ప్రధాన కారణాలు**

- అమ్మకాల ఒత్తిడిలో మదుపరులు
- వాణిజ్య యుద్ధం దిశగా ట్రంప్ అడుగులు
- అంతర్జాతీయ మార్కెట్‌లో అనిశ్చిత వాతావరణం
- భారత్ నుంచి తరలిపోతున్న విదేశీ సంస్థాగత పెట్టుబడులు
- డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ పతనం

# ఒకప్పుడు గురువు అంటే భయభక్తులు ఉండేవి,



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 4- మార్చ్ -26:** కానీ నేడు పరిస్థితి ఆందోళనకరంగా మారింది. విద్యార్థులు క్రమశిక్షణ తప్పడం, ఉపాధ్యాయులపైనే దాడులకు దిగడం సమాజం ఎటు వెళ్తోందో అన్న ప్రశ్నను రేకెత్తిస్తోంది. ఎన్టీఆర్ జిల్లా వీరవల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగిన ఈ ఘటన నిజంగా కలచివేసేలా ఉంది.

**పాఠశాలల్లో "కౌన్సెలింగ్" విధిగా ఉండాలి**

పరీక్షల ఒత్తిడి లేదా వ్యక్తిగత కారణాలతో విద్యార్థులు కోపానికి లోనవుతుంటారు. ప్రతి పాఠశాలలో ఒక ప్రొఫెషనల్ కౌన్సెలర్ ఉండాలి. విద్యార్థుల మానసిక స్థితిని గమనించి వారికి ఎప్పటికప్పుడు ధైర్యం, క్రమశిక్షణ నేర్పాలి.

**2. ఉపాధ్యాయులకు రక్షణ - స్పష్టమైన చట్టాలు**

అధికారుల నుండి లేదా విద్యార్థుల నుండి ఉపాధ్యాయులు వేధింపులకు గురైనప్పుడు వారికి అండగా నిలిచే "టీచర్ ప్రొటెక్షన్ యాక్ట్" లాంటి కఠిన నిబంధనలు ఉండాలి. ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించే వ్యవస్థ ఉండాలి.

**3. తల్లిదండ్రుల బాధ్యత** (Parentsμ Role)

పిల్లలు ఇంట్లో ఎలా ఉంటున్నారు, బయట ఎవరితో తిరుగుతున్నారు అనేది తల్లిదండ్రులు గమనించాలి. "నా కొడుకును కొడతావా?" అని టీచర్‌తో గొడవకు వెళ్లే బదులు, "మా వాడు ఎందుకు ఇలా ప్రవర్తించాడు?" అని విశ్లేషించుకోవాలి. బడిలో టీచర్, ఇంట్లో తల్లిదండ్రులు సమన్వయంతో ఉంటేనే విద్యార్థి దారిలోకి వస్తాడు.

**4. అధికారుల వేధింపులు తగ్గాలి**


2026 నాటి పరిస్థితుల్లో మీరు అన్నట్లు యాప్‌లు, అటెండెన్స్, ర్యాంకుల ఒత్తిడితో టీచర్లు నలిగిపోతున్నారు. అధికారుల లక్ష్యం కేవలం ఫలితాలు మాత్రమే కాకుండా, టీచర్లు ప్రశాంతంగా బోధించే వాతావరణాన్ని కల్పించడం మీద కూడా ఉండాలి

**5.క్రమశిక్షణా చర్యలు** (Zero Tolerance)

ఉపాధ్యాయుడిపై చేయి చేసుకున్న విద్యార్థి విషయంలో ఎలాంటి మొహమాటం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. లేదంటే ఇది మిగిలిన వారికి కూడా అలవాటుగా మారుతుంది. పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థి అయినా సరే, తప్పు చేస్తే శిక్ష పడాల్సిందే.

**ముఖ్య గమనిక:** గురువుకి ఇచ్చే గౌరవం కేవలం ఆ వ్యక్తికి ఇచ్చేది కాదు, అది మనం నేర్చుకునే విద్యకు ఇచ్చే గౌరవం. ఈ విలువలు మళ్ళీ బడిలో ప్రాణం పోసుకోవాలి.

# నా మొదటి సంపాదన రూ.10,000



ప్రముఖ పారిశ్రామికవేత్త, అదానీ గ్రూప్ అధినేత గౌతమ్

అదానీ తన వ్యాపార, పారిశ్రామిక ప్రస్థానాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. జీవిత అనుభవాలతోనే ఎవరికైనా వివేకం వస్తుందన్నారు. విజ్ఞానం మాత్రం బాగా చదివితేనే వస్తుందన్నారు. అహ్మదాబాద్‌లో అదానీ గ్రూప్ ఏర్పాటు చేసిన అదానీ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన ఈ జీవిత సత్యాలు చెప్పారు. కాలేజీ మానేసి 16 ఏళ్ల వయసులో కేవలం రైలు టిక్కెట్‌కు సరిపడా డబ్బులతో ముంబై చేరిన తాను ఎన్ని కష్టాలు పడిందీ వివరించారు. చిన్న వయసులోనే బతుకుదెరువు కోసం ముంబై చేరడం, అక్కడ ఒక వజ్రాల ట్రేడింగ్ కంపెనీలో చేరి మూడేళ్లలోనే ఆ వ్యాపారంలోని మెళకువలు ఆకళింపు చేసుకుని వజ్రాల ట్రేడింగ్ కోసం సొంత బ్రోకరేజీ సంస్థను ఏర్పాటు చేసిన విధానాన్ని వివరించారు. ఈ బ్రోకరేజీ వ్యాపారంలో 1981లో 19 ఏళ్ల వయసులో తొలి ట్రేడింగ్‌లోనే రూ.10,000 కమీషన్ సంపాదించిన విషయాన్నీ ఆయన వెల్లడించారు. 'ఒక జపాన్ కొనుగోలుదారుడితో నేను జరిపిన మొదటి ట్రేడింగ్ నాకు ఇంకా గుర్తుంది. ఆ తొలి ట్రేడింగ్‌లోనే నాకు రూ.10,000 కమీషన్ లభించింది. అప్పుడు నా వయసు 19 సంవత్సరాలు. ఒక ఔత్సాహిక వ్యాపారవేత్తగా అది నా తొలి ప్రయాణం' అన్నారు. అంచెలంచెలుగా ఎదిగా: ఆ తరువాత అహ్మదాబాద్‌కు తిరిగి వచ్చి తన అన్న కొనుగోలు చేసిన ఒక చిన్న పీవీసీ ఫిల్మ్ ఫ్యాక్టరీ నడపడంలో సహాయ పడడం, 1988లో సొంతంగా అదానీ ఎక్స్‌పోర్ట్స్ పేరుతో కమోడిటీస్ ట్రేడింగ్ సంస్థను ఏర్పాటు చేసి, అంచెలంచెలుగా ఎలా వివిధ వ్యాపారాల్లో ఎదిగిందీ అదానీ విద్యార్థులకు వివరించారు. జీవితంలో ఎన్ని అపజయాలు, ఎదురుదెబ్బలు తగిలినా ఎదగాలనే లక్ష్యం నుంచి నీరుగారి పోవద్దని విద్యార్థులను కోరారు. జీవితంలో ఎదగాలని కలలు కనడం సంపన్నులకు మాత్రమే పరిమితమైన సొత్తు కాదన్నారు.



# వడ్డేపల్లి వారి ఇంటా అంబరాన్ని అంటిన హోలీ సంబురాలు



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 4- మార్చ్ -26:** రంగుల పండుగ హోలీ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు నివాసంలో హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులైన రాజేశ్వరరావు కుటుంబ సభ్యులతో పాటు కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలతో పరిశుద్ధ కార్మికులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ హోలీ పండుగ అనేది చెడు మీద మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, సమాజంలో సోదరభావం, ఐక్యత, ప్రేమాభిమానాలు మరింత బలపడేలా ప్రతి ఒక్కరూ ఈ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. రంగుల్లాంటి వైవిధ్యాలు ఉన్నా మనమంతా ఒక్కటే అన్న భావనతో సమాజ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ, మిఠాయిలు పంచుకుంటూ సంతోషంగా వేడుకలను నిర్వహించారు.